ఆదివారం 21 జూలై 2024

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 69 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

రాజకీయాలకు ఎన్టీఆర్ బ్రాండ్

- కులానికి, ప్రాంతానికి అతీతంగా తెలుగువారి అభివృద్ధికి పాటుపడే నాయకత్వం కావాలని
- హైదరాబాద్ అభివృద్ధిలో కమ్మ సామాజికవర్గం భాగస్వాములు కావాలని ఆహ్వానం
- తెలంగాణలో వివక్ష ఉండదు
- మా కులాలను అభిమానిస్తాం.. ఇతర కులాలను గౌరవిస్తాం
- రాజకీయాలకు ఎన్టీఆర్ ఒక బ్రాండ్
- ఎంతో మందికి ఆయన అవకాశాలు ఇచ్చారు

హైదరాబాద్

కులానికి, ప్రాంతానికి అతీతంగా తెలుగువారి అభివృద్ధికి పాటుపడే నాయకత్వం కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హచ్ఐసీసీలో శనివారం జరిగిన కమ్మ గ్లోబల్ సమ్మిట్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిలో కమ్మ సామాజికవర్గం భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. తెలంగాణలో వివక్ష ఉండదని.. మా కులాలను అభిమానిస్తాం, ఇతర కులాలను గౌరవిస్తామని చెప్పారు. సమాజానికి సేవ సహజ గుణాన్ని మరవొద్దని కమ్మ సామాజిక వర్గాన్ని ఆయన కోరారు. రాజకీయాలకు ఎన్టీఆర్ ఒక బ్రాండ్ అని, ఎంతో మందికి ఆయన అవకాశాలు ఇచ్చారని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వాలకు ఆయనే ఆద్యుడని గుర్తు చేశారు."కమ్మ అంటేనే కష్టపడే గుణం ఉన్నవారు.. అమ్మలాంటి ఆప్యాయత కలిగినవారు. కమ్మవారు నేలను నమ్ముకుని కష్టపడి పనిచేస్తారు. ఎక్కడ సారవంతమైన నేల ఉంటే అక్కడ కమ్మవారు కనిపిస్తారు. కష్టపడటం.. పదిమందికి సాయం చేయడం కమ్మవారి - మిగతా3లో

అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్

- ప్రతి మార్చిలోగా ఉన్న ఖాళీల వివరాలు తెప్పించుకుంటాం
- జూన్ 2లోగా నోటిఫికేషన్.. డిసెంబర్ 9లోగా నియామకాలు
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

ఈ నెల 23 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశపెడుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇక నుంచి ప్రతిఏటా మార్చిలోగా అన్ని శాఖల్లో ఉన్న ఖాళీల వివరాలు తెప్పించుకుంటామని తెలిపారు. జూన్ 2వ తేదీలోగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి, డిసెంబర్ 9వ తేదీలోగా నియామకాల ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్సార్)లో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష చొప్పున ఆర్థికసహాయం అందించే 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం' ప్రారంభోత్సవంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని ఆయన చెప్పారు. సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో విజయం సాధించినవారికి మెయిన్స్ కోచింగ్ స్టడీ మెటీరియల్, హాస్టల్ ఖర్చుల కోసం రూ.లక్ష ఆర్థికసాయాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. ప్రతిఏటా రాష్ట్రం నుంచి సివిల్స్‌కు 50 వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నారని, వీరిలో సుమారు 250-300 మంది మెయిన్స్‌కు అర్హత సాధిస్తున్నారని - మిగతా3లో

15 జిల్లాలకు హై అలర్ట్

- మరో మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ముంచెత్తుతున్న ముసురు వాన.. రాష్ట్రంలో పొంగుతున్న వాగులు
- ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి.. అప్రమత్తమైన యంత్రాంగం
- లోతట్టు ప్రాంతాలు అప్రమత్తం.. పెద్దవాగు పరిస్థితిపై సీఎం ఆరా
- జలపాతాలు, చెరువుల వద్దకు వెళ్లొద్దు: పోలీసులు
- కలెక్టర్లను అప్రమత్తం చేసిన మంత్రి సీతక

హైదరాబాద్

రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. మరోవైపు భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భద్రాద్రి జిల్లాలోని పెదవాగు పొంగిపొర్లుతుండటంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు.

అడవులు, జలపాతాల వద్ద పర్యాటక అభివృద్ధికి

చర్యలు చేపట్టండి

- ఐటీ ఉద్యోగులు, జాతీయ ,అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయం పెంచుకునేందుకు ప్రణాళికలు చేయండి
- పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీజులో ఉన్న ఆస్తుల వివరాల పై సమగ్ర నివేదిక సమర్పించండి
- 90 శాతం నిర్మాణాలు పూర్తి చేసి.. వృధాగా ఉన్న పర్యాటక ఆస్తులను గుర్తించి వినియోగంలోకి తీసుకురండి
- క్రీడా మైదానాలు ఖాళీగా పెట్టొద్దు.. రెసిడెన్షియల్ విద్యార్థులతో నిత్యం క్రీడలు నిర్వహించాలి

హైదరాబాద్

రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్, వరంగల్ వంటి జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు.. జలపాతాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయాన్ని పెంచుకోవాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కమల్లు అన్నారు. శనివారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయ లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, నిఇఇ బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సాంస్కృతిక సారధి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ - మిగతా3లో

మరోసారి నిపా వైరస్ కలకలం

- మలప్పురంలో 14ఏళ్ల బాలుడికి పాటిజివ్..!
- కేరళను వణికిస్తున్న నిపా వైరస్
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- హై రిస్క్ కాంటాక్టులను విభజించి.. నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు వెల్లడి

రాజ్యాంగాన్ని కాపాడండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని
- 'రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, కాంగ్రెస్ మోసపూరిత హామీలు, ఇతర అంశాలను గవర్నర్ రాధాకృష్ణన్ దృష్టికి తీసుకెళ్లాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ఎమ్మెల్సీలు కొందరితో వెళ్లి గవర్నర్‌ను కలిశాం

హైదరాబాద్

తెలంగాణలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి జరుగుతోందని, ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిసిన కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడం - మిగతా3లో

మరోసారి నిపా వైరస్ కలకలం

నిపా వైరస్ మరోసారి కేరళను వణికిస్తున్నది. మలప్పురం జిల్లాకు చెందిన 14 ఏళ్ల బాలుడికి వైరస్ సోకినట్లు తేలింది. ఈ క్రమంలో కేరళ ప్రభుత్వం హై అలెర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించింది. పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ సదరు బాలుడికి నిపా వైరస్ సోకినట్లుగా నిర్ధారించిందని ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. ప్రస్తుతం బాలుడు ప్రైవేటు ఆసుపత్రిలో వెంటిలెటర్‌పై చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. బాలుడిని త్వరలోనే కోజికోడ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బాలుడి కాంటాక్టులను ట్రేస్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. హై రిస్క్ కాంటాక్టులను విభజించి.. నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు పేర్కొన్నారు. ముందుజాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఆరోగ్యశాఖ అప్రమత్తం..

మరోసారి నిపా కేసులు వెలుగు చూడడంతో ప్రోటోకాల్ అమలులోకి తీసుకువచ్చింది. ఆరోగ్యశాఖ అదనపు ముఖ్య కార్యదర్శి మలప్పురం, కోజిక్కోడ్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించి.. కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో సిబ్బంది, జనం మాస్క్‌లు ధరించేలా చూడాలని చెప్పారు. గతేడాది సెప్టెంబర్‌లో కేరళలో నిపా వైరస్ కేసులు నమోదయ్యాయి. కేరళలోని కోజికోడ్‌లో ప్రభావం ఎక్కువగా కనిపించింది. కేరళలో వైరస్ విస్తరించే అవకాశం ఉన్నందున చుట్టుపక్కల రాష్ట్రాలను సైతం అప్రమత్తం చేశారు. గత అక్టోబర్‌లో ఐసీఎంఆర్ ఉత్తర కోజికోడ్ జిల్లాలోని మారుతోంకరా నుంచి సేకరించిన గబ్బిలాల నమూనాల్లో నిపా వైరస్ యాంటీబాడీస్ ఉన్నట్లు నిర్ధారించింది.

లక్షణాలు ఇవే..

నిపా వైరస్ కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. వైరస్ సోకిన వారిలో మొదట్లో ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. నిపా వైరస్ ప్రధానంగా ఊపిరితిత్తులు, మెదడుపై దాడి చేస్తుంది. లక్షణాల్లో దగ్గు, గొంతునొప్పి నుంచి వేగంగా శ్వాస తీసుకోవడం, జ్వరం, వికారం, వాంతులు, జీర్ణాశయాంతర సమస్యలు కనిపిస్తాయి. ఈ వైరస్ మెదడువాపునకు కారణమవుతుంది. కొన్ని సందర్భాల్లో కోమాలోకి వెళ్లడంతో పాటు మరణం సంభవించే ప్రమాదం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నిపా వైరస్ అంటే..

నిపా వైరస్ అనేది గబ్బిలాల ద్వారా సంక్రమించే జూనోటిక్ వైరస్. మానవులతో పాటు ఇతర జంతువులకు సైతం సోకుతుంది. ఈ వైరస్ కారణంగా మరణాల రేటు ఎక్కువగానే ఉంటుంది. 40 నుంచి 75శాతం వరకు మరణాల రేటు ఉంటుంది. ఆగ్నేయ ఆఫ్రికా, ఆగ్నేయ ఆసియాలో నిపా వైరస్ కేసులు నమోదయ్యాయి. నిపా వైరస్? సోకిన 14 రోజుల నుంచి 45 రోజుల మధ్యలో వ్యాధి నయమవుతుంది. కోలుకున్న వారిలో చాలా మంది ఆరోగ్యంగానే ఉంటారు. కానీ, 20శాతం మందిలో నరాలకు సంబంధించిన సమస్యలు ఎదురవుతాయని గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

యూపీఎస్సీ ఛైర్మన్ రాజీనామా

న్యూఢిల్లీ : యూపీఎస్సీ ఛైర్మన్ మనోజ్ సోని రాజీనామా చేశారు. ఇంకా 5 ఏళ్ల పదవీ కాలం ఉండగానే మనోజ్ సోని.. తన పదవికి రాజీనామా చేయడం ప్రస్తుతం తీవ్ర ఊహాగానాలకు దారి తీస్తోంది. అయితే గత ఏడాది యూనియన్ పబ్లిక్ కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మనోజ్ సోని.. ఉన్నట్లుండి రాజీనామా చేయడం కీలకంగా మారింది. మరోవైపు.. ఇటీవల కొన్ని రోజులుగా ట్రైనీ ఐఏఎస్ పూజా ఖేద్కర్ వివాదం కొనసాగుతుండగా.. ఈ సమయంలో యూపీఎస్సీ ఛైర్మన్ రాజీనా చేయడం తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే మనోజ్ సోనీ రాజీనామా నిర్ణయం.. ఆయన వ్యక్తిగత కారణాలతోనే తీసుకున్నారని యూపీఎస్సీ అధికారిక వర్గాలు తెలిపాయని వెల్లడించాయి.అయితే యూపీఎస్సీ ఛైర్మన్‌గా మనోజ్ సోని.. 2023 ఏప్రిల్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇక మనోజ్ సోని.. పదవీకాలం ఇంకా ఐదేళ్లు ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ వివాదం తీవ్ర సంచలనంగా మారిన వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అయితే పూజా ఖేద్కర్ వివాదానికి మనోజ్ సోనీ రాజీనామాకు ఎలాంటి సంబంధం లేదని.. యూపీఎస్సీ అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు 15 రోజుల క్రితమే మనోజ్ సోనీ.. తన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించినట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే.. మనోజ్ సోని రాజీనామాను రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపీఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరిన మనోజ్ సోని.. గతేడాది ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.మనోజ్ సోని పదవీకాలం.. 2029 మే 15 వ తేదీ వరకు ఉంది. అయితే యూపీఎస్సీ ఛైర్మన్ పదవిలో ఉండటం ముందు నుంచీ మనోజ్ సోని సుముఖంగా లేరని తెలుస్తోంది. తనను యూపీఎస్సీ ఛైర్మన్ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఆయన అభ్యర్థించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇకపై ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని మనోజ్ సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపీఎస్సీ ఛైర్మన్ పదవికి ముందు ఆయన గుజరాత్‌లోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వరుసగా రెండుసార్లు వీసీగా పని చేశారు.దేశంలో అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ సహా వివిధ ఉద్యోగాలను ఎంపిక చేసేందుకు యూపీఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్షను నిర్వహిస్తూ ఉంటుంది. ఈ పరీక్షతోనే ఐఏఎస్‌కు ఎంపికైన ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్‌పై ఇటీవల తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆమె అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని.. అవకతవకలు చేసినట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై ఇప్పటికే సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ.. ఆమెకు శుక్రవారం షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది.

ల్యాండ్ జీహాద్, లవ్ జీహాద్‌ను ప్రోత్సహిస్తున్న సోరెన్

రాంచీ: గిరిజన ముఖ్యమంత్రిగా గిరిజనుల స్థితిగతులను పట్టించుకోవడానికి బదులు 'ల్యాండ్ జీహాద్', 'లవ్ జీహాద్'లను జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రోత్సహిస్తున్నారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. దీంతో భూములు, జనాభా మధ్య సమతుల్యం దెబ్బతింటోందని చెప్పారు. వేలాది మంది చొరబాటుదారులు గిరిజన అమ్మాయిలను వివాహం చేసుకొని, సర్టిఫికెట్లు పొందుతున్నారని, భూములు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే గిరిజనుల జనాభా తగ్గిపోగా, రాబోయే రోజుల్లో గిరిజనుల జనాభా మరింత తగ్గిపోనుందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే శ్వేతపత్రం విడుదల చేయడం ద్వారా గిరిజనుల భూములు, భౌగోళిక ముఖచిత్రం, రిజర్వేషన్లకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.రాంచీలో శనివారంనాడు జరిగిన జార్ఖండ్ బీజేపీ వర్కింగ్ కమిటీ సమావేశంలో అమిత్‌షా మాట్లాడుతూ, జేఎంఎం-కాంగ్రెస్ కూటమి అవినీతికి పాల్పడుతూ, గిరిజనులకు వ్యతిరేకంగా పనిచేస్తోందని అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఓటర్ల వద్దకు వెళ్లి హేమంత్ సోరెన్ ప్రభుత్వ వైఫల్యాలను వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.



జార్ఖండ్‌ను తెచ్చింది మేమే..

జార్ఖండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది, అభివృద్ధి చేసింది బీజేపీయేనని అమిత్‌షా గుర్తుచేశారు. గత పదేళ్లలో జార్ఖండ్ అభివృద్ధికి కాంగ్రెస్ రూ.84 వేల కోట్లు ఇస్తే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూ.3 లక్షల 84 వేల కోట్లు రాష్ట్రానికి ఇచ్చారని చెప్పారు. నక్సలిజంతో రాష్ట్రం ఎప్పుడూ అల్లాడుతుండేదని, మోదీ ప్రభుత్వం బీహార్, జార్ఖండ్‌లలో నక్సలిజాన్ని నిర్మూలించిందని అన్నారు.

ఆ డబ్బేదరిది?

కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో రూ.300 కోట్లు, మినిస్టర్ పీఏ ఇంట్లో రూ.30 కోట్లు పట్టుబడ్డాయని, ఆ సొమ్ము ఎవరిది, ఎక్కడి నుంచి వచ్చిందో కాంగ్రెస్ చెప్పగలదా అని అమిత్‌షా ప్రశ్నించారు. అలాంటి అవినీతి పరులతో నడుస్తున్న కాంగ్రెస్, జేఎంఎం ఒకరితో ఒకరు అంటకాగుతున్నాయని విమర్శించారు. జార్ఖండ్ సమస్యలను హేమంత్ సోరెన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని, తన సొంత కుటుంబం అభివృద్ధి చెందితే అదే గిరిజనుల అభివృద్ధిగా ఆయన భావిస్తుంటారని విమర్శించారు. గిరిజన మహిళను భారత రాష్ట్రపతిగా చేసిన క్రెడిట్ బీజేపీదేనని చెప్పారు. ఓబీసీల సంక్షేమానికి మోదీ కట్టుబడి ఉన్నారని, వారి కోసం కమిషన్ వేసి అన్ని కేంద్ర పరీక్షల్లోనూ 27 శాతం రిజర్వేషన్ కల్పించారని, వారి హక్కులను కాపాడారని అన్నారు. మోదీ మంత్రివర్గంలో కూడా ఎక్కువ మంది వెనుకబడిన తరగతుల వారేనని, సోరెన్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి మోదీ ప్రభుత్వానికి జార్ఖండ్ ప్రజలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

వడోదరలో షాకింగ్ ఘటన.. కొంచెం అయితే ఇక అంతే..!

గుజరాత్: వడోదరలో ఓ పాఠశాల తరగతి గదిలో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నగరంలోని వాఘోడియా రోడ్డులోని శ్రీ నారాయణ్ గురుకుల పాఠశాల మొదటి అంతస్తులో శుక్రవారం రోజు ఈ ఘటన జరిగింది. మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసే సమయంలో తరగతి గది ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఓ విద్యార్థికి గాయాలు అయ్యాయి.

ఘటనకు సంబంధించిన వివరాలు..

రోజు మాదిరిగానే విద్యార్థులు శుక్రవారం రోజున నారాయణ్ గురుకుల పాఠశాలకు వచ్చారు. క్లాసులు ముగిసిన తర్వాత మధ్యాహ్నం 12:30గంటల సమయంలో ప్రశాంతంగా భోజనం చేస్తున్నారు. అయితే ఆ రోజు మాత్రం విద్యార్థులకు ఎప్పటిలాగే మామూలుగా గడవలేదు. ఏమైందో తెలిదు కానీ.. ఉన్నట్టుండి ఒక్కసారిగా మెల్లటి అంతస్తు గోడతో సహా సగం కూలిపోయింది. దీంతో పలువురు విద్యార్థులు కింద పడిపోయారు. ఘటనలో ఏదో తరగతి విద్యార్థులు తలకు స్వల్పగాయాలు అయ్యాయి. పలు సైకిళ్లు ధ్వంసం అయ్యాయి. పాఠశాల ప్రిన్సిపల్ రూపల్ షా తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించింది. హుటాహుటిన సిబ్బంది మెట్లదం అక్కడికి చేరుకున్నాం. పలువురు విద్యార్థులు కిందపడిపోయి ఉన్నారు. అందులో ఒకరి తలకు గాయమైంది. అతణ్ని వెంటనే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాం. మిగిలిన విద్యార్థులను సైతం సురక్షిత ప్రదేశానికి తరలించాం. విద్యార్థుల సైకిళ్ల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలంపై గోడ కూలిపోయింది. దీంతో దాదాపు 12 సైకిళ్ల వరకు దెబ్బతిన్నాయి. వెంటనే వడోదర అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చాం. పాఠశాలకు చేరుకున్న వారు వెంటనే సహాయక చర్యలు చేపట్టారని" ఆయన చెప్పారు. ప్రమాదంలో స్వల్పగాయాలతో గాయపడి చికిత్సపొందుతున్న 7వ తరగతి విద్యార్థి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. గోడ కూలిపోవడంపై పాఠశాల నుంచి తమకు ఫోన్ వచ్చినట్లు అగ్నిమాపక శాఖ అధికారి వినోద్ మోహితే తెలిపారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్నామని, ఓ విద్యార్థికి స్వల్పగాయాలు అయ్యాయని ఆయన చెప్పారు. చిన్నారిని వెంటనే ఆస్పత్రికి తరలించామని, శిథిలాలు తొలగించగా.. సుమారు 10నుంచి 12సైకిళ్ల ధ్వంసమై ఉన్నట్లు గుర్తించామని వినోద్ మోహితే తెలిపారు. అయితే ఘటనకు సంబంధించిన వీడియో మాత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు రూ.1,000.. హర్యానా ఎన్నికల్లో ఆప్ హామీలు

చండీగఢ్: ఢిల్లీ, పంజాబ్‌లో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) హర్యానా అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించింది. ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు రూ.1,000 సాయం వంటి హామీలు ప్రకటించింది. ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ హర్యానాలో 'కేజ్రీవాల్ కి హామీలు' పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, అందరికీ ఉచిత వైద్యం, పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, మహిళలకు నెలకు రూ.1000 వంటి హామీలు అందులో ఉన్నాయి. కాగా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ సీనియర్ నేత సంజయ్ సింగ్‌తో కలిసి పంచకులలో ఎన్నికల ప్రచారానికి సునీతా కేజ్రీవాల్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఢిల్లీ, పంజాబ్‌లో అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొచ్చిందని తెలిపారు. మొహల్లా క్లినిక్‌ల విజయాలు, దేశ రాజధానిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి గురించి ఆమె ప్రస్తావించారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ హర్యానాకు చెందిన వ్యక్తి అని సునీత కేజ్రీవాల్ తెలిపారు. 'ఆయన (అరవింద్ కేజ్రీవాల్) హర్యానాలోని హిసార్‌లో పెరిగారు. ఈ కుర్రోడు (అరవింద్ కేజ్రీవాల్) దేశ రాజధానిని పాలిస్తాడని కలలో కూడా ఎవరూ ఊహించలేదు. ఇది చిన్న విషయం కాదు. ఇది ఒక అద్భుతం కంటే తక్కువ కాదు. ఆయన ఏదైనా గొప్పగా చేయాలని భగవంతుడు కోరుకుంటాడని నా నమ్మకం' అని అన్నారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ జీరో నుంచి ప్రారంభించి, సొంత పార్టీని స్థాపించి ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారని సునీతా కేజ్రీవాల్ ప్రశంసించారు. పెద్ద నాయకులు చేయలేని పనులు ఆయన చేశారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు అరవింద్ కేజ్రీవాల్‌ను ఆయన పనుల ద్వారా గుర్తిస్తున్నారని అన్నారు. అయితే ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో హర్యానాలో ఎన్నికల ప్రచార బాధ్యతలను ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ చేపట్టారు.

రూ.373 కోట్లతో డైనోసార్ అస్థిపంజరాన్ని కొనుగోలు చేసిన బిలియనీర్

%వేలం రికార్డులు బద్దలు కొట్టిన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ 'సిటాడెల్' అధినేత కెన్ గ్రిఫిన్

15 నిమిషాల వేలం పాటలో అరుగురితో పోటీపడ్డ సంపన్నుడు

చెక్కుచెదరని అతిపెద్ద డైనోసార్ అస్థిపంజరంగా గుర్తింపు

అమెరికాకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ 'సిటాడెల్' వ్యవస్థాపకుడు, సీఈవో కెన్ గ్రిఫిన్ సుమారు రూ.373 కోట్లతో (44.6 మిలియన్ డాలర్లు) ఓ డైనోసార్ అస్థిపంజరాన్ని కొనుగోలు చేశారు. వేలం రికార్డులను బద్దలు కొడుతూ ఆయన ఈ డైనోసార్ అస్థిపంజరాన్ని దక్కించుకున్నారని 'న్యూయార్క్ పోస్ట్' కథనం పేర్కొంది. 'సోథెబైస్' అనే వేలం నిర్వహణ సంస్థ న్యూయార్క్‌లో బుధవారం నిర్వహించిన వేలంలో దీనిని దక్కించుకున్నారని తెలిపింది. కాగా ఆయన కొనుగోలు చేసిన డైనోసార్ అస్థిపంజరం అతి పెద్దదని, చెక్కుచెదరనిదని వివరించింది. వేలం చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక ధరకు అమ్ముడుపోయిన శిలాజ వస్తువు ఇదేనని తెలిపింది. కాగా ఈ డైనోసార్ అస్థిపంజరం దాదాపు 150 మిలియన్ సంవత్సరాల పురాతనమైనదని అంచనా వేస్తున్నారు. ఈ భారీ అస్థిపంజరానికి 'అపెక్స్' అని పేరుపెట్టారు. కొలరాడోలోని డైనోసార్ అనే ప్రాంతానికి వెలుపల మే 2022లో తవ్వకాల చేపట్టిన పాలియోంటాలజిస్ట్ జాసన్ కూపర్ దీనిని గుర్తించారు. ఇప్పటివరకు కనుగొన్న డైనోసార్ అస్థిపంజరాల్లో 'అపెక్స్' అతి పెద్దదని వేలం నిర్వహణ సంస్థ 'సోథెబైస్' పేర్కొంది. దీని ఎత్తు 11 అడుగుల (3.3 మీటర్లు), 27 అడుగుల (8.2 మీటర్లు) పొడవు ఉందని తెలిపింది. మొత్తం 319 ఎముకలు ఉంటాయని అంచనా వేయగా అందులో 254 ఎముకలు చెక్కు చెదరకుండా ఉన్నాయని తెలిపింది. కాగా 'అపెక్స్'ను దక్కించుకునేందుకు ఏకంగా ఆరుగురు పోటీపడ్డారు. 15 నిమిషాల పాటు వేలంపాట జరిగింది. కెన్ గ్రిఫిన్ అందరినీ అధిగమించి ఈ అస్థిపంజరాన్ని దక్కించుకున్నారు. నిజానికి ఈ అస్థిపంజరం 6 మిలియన్ల డాలర్ల వరకు అమ్ముడుపోతుందని అంచనా వేశారు. కానీ ఏకంగా 44.6 మిలియన్ డాలర్ల పలకడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అంచనా కంటే 11 రెట్లు అధిక ధర పలకడంతో రికార్డులు కూడా బద్దలయ్యాయి. కాగా ఫోర్బ్స్ ప్రకారం కెన్ గ్రిఫిన్ సంపద సుమారు 37.8 బిలియన్ డాలర్లు ఉంటుందని అంచనాగా ఉంది. ఆయన రిపబ్లికన్ పార్టీకి రెగ్యులర్‌గా డొనేట్ చేస్తుంటారని పేర్కొంది.

బీహారీలు బాగా పనిచేస్తున్నప్పుడు.. బీహార్ ఎందుకు వెనుక ఉంది?: చిరాగ్ పాశ్వాన్

పాట్నా: బీహారీలు బాగా పనిచేస్తున్నప్పుడు, బీహార్ ఎందుకు వెనుక ఉంది? అని కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు మనం సమాధానం వెతకాలని సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు. బీహార్‌కు చెందిన లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) నాయకుడైన చిరాగ్ పాశ్వాన్, ఆ రాష్ట్ర సమస్యలపై శనివారం స్పందించారు. పీటీఐతో మాట్లాడిన ఆయన బీహార్‌లో పెరుగుతున్న నేరాలు, వలసలపై ఆందోళన వ్యక్తం చేశారు. వలసలను అరికట్టడానికి సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగడానికి ఒక విజన్ అవసరమని స్పష్టం చేశారు. 'సమస్య ఏమిటంటే, ఒక విజన్ ఉండాలి. దానిని అమలు చేయాలి' అని మీడియాతో అన్నారు. కాగా, బీహార్‌కు ప్రత్యేక కేటగిరీ హోదా డిమాండ్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. అయితే నీతి ఆయోగ్ సిఫార్సులు ఈ డిమాండ్‌కు విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ వంటి ప్రత్యామ్నాయం ఇవ్వాలని ఆయన అన్నారు. మరోవైపు బీహార్‌లో ఇటీవల 15 వంతెనలు కూలడంపై చిరాగ్ పాశ్వాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన సమస్య అని తెలిపారు. 'ఎక్కడో అవినీతి జరిగింది. రాజీ కుదిర్చారు. అప్పుడు ప్రభుత్వంలో ఎవరున్నారన్న దానిపై రాజకీయం చేయడం నాకు ఇష్టం లేదు. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నాం. అలా జరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనదే. ఎవరు బాధ్యులైనా బాధ్యత వహించాలి, శిక్షించాలి. తద్వారా భవిష్యత్తుకు ఒక ఉదాహరణ ఏర్పడుతుంది' అని అన్నారు.

అడవులు, జలపాతాల వద్ద పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టండి

-మొదటిపేజీ తరువాయి

సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆరా తీశారు. కళాకారులను సమాజ అభివృద్ధికి పూర్తిగా వాడుకోవడం లేదు.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఓ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసింది.. ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైంది. గతంలో ప్రారంభించి 90 శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయండి, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడామైదానాలు ఉన్నాయి. వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయి.. అధికారులు వెంటనే స్పందించి.. నిత్యం క్రీడలు నిర్వహించి... మైదానాలను ఉపయోగించుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడామైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉంది.. వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించండి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఏడాది మొత్తంగా ప్రభుత్వ క్రీడా మైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పర్యాటక శాఖ సొంత ఆస్తులు, లీ జ్ లో ఉన్న ఆస్తుల వివరాలపై ఒక సమగ్ర నివేదిక ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, అడవులను పర్యాటక సాంస్కృతిక శాఖలు పెద్ద సంఖ్యలో వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు.

కల్చర్ అంటే ఆటలు పాటలు అనుకుంటున్నారు.. కానీ కల్చర్ అంటే జీవన విధానం అని చాలామందికి తెలియదని పర్యాటక శాఖ మంత్రి చూపల్లి కృష్ణారావు అన్నారు. కళాకారులు ప్రజల జీవన విధానంలో మెరుగైన మార్పులు తెచ్చేందుకు.. తీసుకునే ఆహారం, వేసుకునే దుస్తులు ఇలా అన్ని అంశాల పైన గ్రామీణ ప్రజానీకాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి అన్నారు. రాష్ట్రంలో ఉన్న చెక్ పోస్ట్ లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించేందుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని అధికారులను మంత్రి జూపల్లి ఆదేశించారు. రాష్ట్రంలో సంస్కృతి, వారసత్వ సంపదలు ఘనంగా ఉన్న ఆ మేరకు వాటిని వినియోగించుకుని పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించలేకపోతున్నాం, రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షించేందుకు దృష్టి సారించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వాణిజ్య పన్నుల శాఖ ఉన్న తాధికారి ాం రిజ్వి, జయఅ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, యూత్ సర్వీసెస్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారి శ్రీధర్, ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హోలికేరి, టూరిజం కార్పొరేషన్ ఎండి ప్రకాష్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడండి...

-మొదటిపేజీ తరువాయి

లేదని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు వందల కోట్లు లాభం అని పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ఎగ్జామ్స్ 4 నెలలు వాయిదా వేశారంటే, 4 వందల కోట్లు వస్తాయా ? అందులో సీఎం రేవంత్ వాటా ఎంత ? అని కేటీఆర్ ప్రశ్నించారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, కాంగ్రెస్ మోసపూరిత హామీలు, ఇతర అంశాలను గవర్నర్ రాధాకృష్ణన్ దృష్టికి తీసుకెళ్లాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ఎమ్మెల్సీలు కొందరితో వెళ్లి గవర్నర్‌ను కలిశాం. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువత, గ్రూప్స్ అభ్యర్థులకు ఇచ్చిన హామీలను ఎలా తుంగలో తొక్కి, మోసం చేస్తుందో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. హామీలు అమలు చేయాలని నిరసన తెలిపిన విద్యార్థుల నిర్బంధం, అణిచివేత, అక్రమ అరెస్టులు, అక్రమ కేసులతో రాష్ట్రంలో భయానక వాతావరణం కల్పించారని ఫిర్యాదు చేశాం. చిక్కడపల్లి సిటి సెంట్రల్ లైబ్రరీలో, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు, నిరుద్యోగులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తూ ఉద్యమం నాటి అణిచివేత వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అవలంభిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు కల్పన, జాబ్ క్యాలెండర్ విడుదలకు సంబంధించి ఇచ్చిన ప్రకటనలు, హామీలను గవర్నర్ కు తెలియజేశాం. తెలంగాణలో గ్రూప్ 1, 2, 3 పోస్టులు పెంచుతామన్న హామీలు పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడం లేదని, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని గవర్నర్ కు తెలిపాం. విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీఛార్జ్ లు, అక్రమ అరెస్టులపై సైతం గవర్నర్ సీరియస్ అయ్యారని కేటీఆర్ తెలిపారు. హోం శాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగుతానని గవర్నర్ చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా నెగ్గిన దానం నాగేందర్ మళ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసినట్లు, స్పీకర్ గారికి కూడా ఫిర్యాదు చేశామని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం వాటిల్లవద్దని గవర్నర్ అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వాన్ని వివరణ ఇవ్వాలని లేఖ రాస్తా అని చెప్పారని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షిస్తున్నట్లు రాహుల్ గాంధీ పోజులు కొడుతూ, మరోవైపు వేరే పార్టీ ఎమ్మెల్యేల్ని కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రాజ్యాంగ విరుద్ధమైన చర్యలను గవర్నర్ తో పాటు, రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. తన పరిధిలో ఏ అంశంలో అయినా న్యాయం చేస్తామని గవర్నర్ అన్నారని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగ పాలు అయ్యిందని, ఇక మేడిగడ్డ కొట్టుకు పోయిందని దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు సిగ్గుతో తల దించుకోవాలన్నారు. కొన్ని రోజుల్లోనే రిపేర్లు పూర్తి కావడంతో వరద లాగ నీళ్లు వస్తున్న మేడిగడ్డ తట్టుకోవటమంటే అదే కాళేశ్వరం గొప్పతనం అన్నారు. త్వరలోనే మేడిగడ్డను సందర్శించి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

సివిల్స్ అభ్యర్థులకు చేయూత

సివిల్స్ అభ్యర్థులకు రూ.లక్ష ఆర్థిక సాయం

'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు రూ.లక్ష ఆర్థిక సాయం

సింగరేణి సంస్థ ద్వారా ఈ సాయాన్ని ఇవ్వనున్న సీఎం రేవంత్ రెడ్డి

మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా ఉద్యోగం సాధించాలి

సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి

ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం సివిల్స్ అభ్యర్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించనుంది. సింగరేణి సంస్థ ద్వారా ఈ సాయాన్ని ఇవ్వనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రజాభవన్‌లో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలని.. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి సివిల్స్ 2024లో విజయం సాధించిన అభ్యర్థులకు జ్ఞాపికను అందజేశారు. అభ్యర్థులు తెలంగాణకు చెందిన వారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ (ఈడబ్ల్యూఎస్ కోటా) సామాజిక వర్గాలకు చెందిన వారై ఉండాలి. యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల లోపు మాత్రమే ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల శాశ్వత ఉద్యోగులు అనర్హులు. గతంలో ఈ పథకం ద్వారా ప్రయోజనం పొంది ఉండకూడదు. ప్రిలిమ్స్ పాసైన అభ్యర్థులు వారి ప్రయత్నంలో ఒకే ఒకసారి మాత్రమే ఈ ఆర్థిక సాయం పొందే వీలుంటుంది. కాగా, దేశవ్యాప్తంగా దాదాపు 14 లక్షల మంది సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు రాస్తున్నట్లు అంచనా. తెలంగాణ నుంచి దాదాపు 50 వేల మంది సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలుస్తుండగా.. దాదాపు 400 నుంచి 500 మంది వరకూ ప్రిలిమ్స్‌లో అర్హత సాధిస్తున్నట్లు అంచనా. వీరికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందనుంది. ఈ సందర్భంగా జాబ్ క్యాలెండర్‌పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చిలోగా అన్ని శాఖల్లో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామని.. జూన్ 2లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని.. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించినట్లు వివరించారు. పరీక్షలు మాటిమాటికీ వాయిదా పడడం మంచిది కాదని.. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్ - 2 పరీక్ష వాయిదా వేసినట్లు చెప్పారు. గ్రూప్ 1, 2, 3, పోలీస్, డీఎస్సీ, టెట్ ఇలా పరీక్ష ఏదైనా సరైన సమయంలో సమర్థంగా నిర్వహించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు

కర్నాటకలో భారీ వర్షాలు

శ్రీశైలం జలాశయానికి భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు

శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి నీటిని వదిలిన అధికారులు

హైదరాబాద్ : కర్నాటకలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కృష్ణా నదిలోకి వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి భారీ వరద నీరు చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి జూరాల నుంచి నీటిని అధికారులు వదిలారు. జూరాల రిజర్వాయర్ నుంచి స్పిల్ వే ద్వారా 19,615 వేల క్యూసెక్కులు, జల విద్యుత్ ద్వారా 37వేల 250 క్యూసెక్కుల చొప్పున 56, 865 క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు వదిలారు. తెలంగాణలో గత రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నారు. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. ఇన్ ఫ్లో : 70,000 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో : 56,865 క్యూసెక్కులు, పూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 318.516 మీటర్లు, ప్రస్తుత నీటి సామర్థ్యం: 317.420 మీటర్లు, పూర్తిస్థాయి నీటి నిల్వ: 9.657 టిఎంసి, ప్రస్తుత నీటి నిల్వ : 7.498 టిఎంసిఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాలలో 10 యూనిట్లలో 395 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

రాజకీయాలకు ఎన్టీఆర్ బ్రాండ్

-మొదటిపేజీ తరువాయి

లక్షణం. కమ్మసామాజికవర్గం నన్ను ఎంతగానో అభిమానిస్తుంది. ఎన్టీఆర్ లైబ్రరీలో మేం చదువుకున్న చదువు.. మమ్మల్ని ఉన్నతస్థానంలో నిలబెట్టింది. నాయకత్వానికి ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారు. ఎన్టీఆర్ రాజకీయంగా ఎంతోమందికి అవకాశాలు ఇచ్చారు. దేశంలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంకీర్ణ రాజకీయాల వల్లే ఇవాళ చాలా మందికి రాజకీయ అవకాశాలు వచ్చాయి. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చేందుకు మీరు భాగస్వాములు కావాలి. మీలో నైపుణ్యాలను ప్రోత్సహించడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మాకు భేషజాలు లేవు.. మా కులాన్ని అభిమానిస్తాం.. ఇతర కులాలను గౌరవిస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎవరిపై వివక్ష ఉండదు.. అది మా ప్రభుత్వ విధానం కాదు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ఒక హక్కు. నిరసన తెలపకుండా నియంత్రించాలనుకుంటే.. ఫలితాలు ఎలా ఉంటాయో మీరు చూశారు. జాతీయ స్థాయిలో తెలుగువారు లేని లోటు కనిపిస్తోంది. కుల, మతాలకు అతీతంగా జాతీయ స్థాయిలో రాణించే తెలుగువారిని ప్రోత్సహించాలి. వివాదంలో ఉన్న 5 ఎకరాల కమ్మ సంఘం భూ సమస్యను పరిష్కరిస్తాం. భూసమస్యను పరిష్కరించడంతో పాటు సంఘం భవన నిర్మాణానికి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పదిమందికి సాయం చేసే మీ సహజ గుణాన్ని వీడొద్దని కోరుతున్నాన"ని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ గవర్నర్ రామ్మోహన్ రావు, మంత్రులు కోమటిరెట్టి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సినీ నటుడు మురళీ మోహన్, జెట్టి కుసుమకుమార్, సత్యవాణి, జీవిత రాజశేఖర్ దంపతులు, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, కమ్మ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2023లో రాష్ట్రం నుంచి సివిల్స్‌కు ఎంపికైన 35 మందిని, ఐఎఫ్ఎస్‌కు ఎంపికైన ఆరుగురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, హరర వేణుగోపాల్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, ఎంపీలు రామసహాయం రఘురామ్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, కే ప్రేమసాగర్‌రావు, మకన్ సింగ్‌రాజ్ ఠాకూర్, మట్టా రాగమయి, కనీస వేతనాల కమిషన్ చైర్మన్ జనక్‌ప్రసాద్, ఇంధనశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సీఎంవో సెక్రటరీ మాణిక్‌రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాసర్ తదితరులు పాల్గొన్నారు.

25న తెలంగాణ కేబినెట్

హైదరాబాద్ : తెలంగాణ మంత్రివర్గం ఇరవై ఐదో తేదీన సమావేశం కానుంది. అసెంబ్లీలో ప్రవేశ పెట్టాల్సిన పూర్తి స్థాయి బడ్జెట్ ను మంత్రి వర్గం ఆమోదిస్తుంది. ఇరవై మూడో తేదీ నుంచే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. ఇరవై ఐదో తేదీన బడ్జెట్ ప్రవేశ పెడతారు . ఆ రోజు ఉదయమే అసెంబ్లీ కమిటీ హాల్‌లో .. మంత్రివర్గం భేటీ అవుతుంది. రైతు భరోసా పథకంపై చర్చతో పాటు, జాబ్ కాలెండర్‌ను విడుదల చేయటం వంటి అంశాలను ఈ సమావేశాల్లో ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది.

ఈ సారి తెలంగాణ బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్ల వరకు ఉండే అవకాశం ఉంది. నిజానికి ఇంకా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించలేదు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీన పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. అందులో వచ్చే గ్రాంట్లు, బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలను బట్టి బడ్జెట్ ప్రతిపాదనలకు తుదిరూపు ఇవ్వనున్నారు. కేంద్రం నుంచి రూ.60 వేల కోట్లకు పైగానే గ్రాంట్లు, రుణాల రూపంలో వస్తాయని అంచనా వేస్తున్నారు. 2023-24లో కేంద్రం నుంచి రూ.41,259 కోట్ల గ్రాంట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. చివరికి రూ.9,729.91 కోట్లు మాత్రమే వచ్చాయి. ఈ కారణంగా గ్రాంట్లలో 76.42% సొమ్మును ఇవ్వకపోవడంతో, రాష్ట్ర ఆదాయం రూ.2.18 లక్షల కోట్లకే పరిమితమైంది. ఈ కారణంగానే 23న కేంద్ర బడ్జెట్‌ను జాగ్రత్తగా పరిశీలించి, గ్రాంట్లపై స్పష్టమైన అవగాహన వచ్చిన అనంతరం రాష్ట్ర ఆదాయ, వ్యయాల మొత్తాలను రుపొందించాలని ఆర్థికశాఖకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. బడ్జెట్ లో ఈ సారి పథకాల కోసం భారీగా నిధులు కేటాయించాల్సి ఉంది. ఒక్క రైతు బంధు పథకానికే రూ. 31 వేలు కేటాయించనున్నారు. అలాగే ఇతర పథకాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాల్సి ఉంది. అందుకే అభివృద్ధి పనుల కన్నా ఈ సారి పథకాల తోనే బడ్జెట్ నిండిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శ్రావణ మాసం నుంచి టీఆర్ఎస్సే...

హైదరాబాద్ : : కొన్ని సెంటిమెంట్లు బలంగా పాతుకుని పోతాయి. ప్రజల గుండెల్లో శాశ్వత ముద్రను వేస్తాయి. సాధారణంగా ఒక ఇంటిని మారి మరో ఇంటికి వెళ్లగానే మనసులో ఏదో తెలియని వెలితి కనిపిస్తుంది. ఖాళీ చేసి వచ్చిన చుట్టుపక్కల ఉన్నవారితో సాంగత్యం, ఆ ఇంటిపై పెంచుకున్న మమకారం, అనుబంధాలు, ఆప్యాయతలు కొత్తగా చేరిన ఇంటి చుట్టుపక్కల వాతావరణంతో కలవడానికి కొంత సమయం పడుతుంది. దశాబ్దం క్రితం ఉద్యమంలో కీలక పాత్ర వహించిన పార్టీగా టీఆర్ఎస్ కు మంచి పేరు ఉంది. ఆ పేరు బలంతోనే కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. అదే సెంటిమెంట్ తో రెండోసారి కూడా అధికారంలోకి వచ్చారు. అయితే రెండో సారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ కు జాతీయ రాజకీయాలపై మోజు పెరిగింది. మరి ఏ జ్యోతిష్కుడు చెప్పాడో..ఎవరు సూచించారో బిష్త్రగానీ పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ కు మార్చేశారు. కనీసం తన సన్నిహితులైన మంత్రులు, అధికారులకు కూడా చెప్పకుండా పార్టీ పేరును బీఆర్ఎస్ గా మార్చే నిర్ణయం తీసుకున్నారు. ఎప్పుడైతే పార్టీ పేరు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారో అప్పటినుంచి కేసీఆర్ కు కష్టాలు దాపురించాయి. గతేడాది కవిత అరెస్టుతో మొదలైన కష్టాలు..తదనంతరం అసెంబ్లీ ఎన్నికలలో అధికారం కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికలలో సున్నా ఫలితాలు, మరో పక్క వెంటాడుతున్న కేసులు, పార్టీ నుంచి వలసలు..ఈ పరిణామాల మధ్య పార్టీ భవితవ్యమే ప్రశ్నార్థకంగా మారింది. దీనితో బీఆర్ఎస్ శ్రేణులు, పార్టీ ప్రముఖుల నుంచి అధినేత కేసీఆర్ ను పార్టీ పేరు మార్చాల్సిందిగా డిమాండ్లు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. టీఆర్ఎస్ పేరులో తెలంగాణ అస్తిత్వం ఉందని..అదే బీఆర్ఎస్ అనగానే అస్తిత్వాన్ని కోల్పాయామని కార్యకర్తలు చెబుతున్నారు. గతంలో కూడా ఇదే ప్రతిపాదన కేసీఆర్ ముందుకు రాగా పార్టీ పేరు మార్చే ప్రసక్తే లేదని ప్రకటించారు. ఈ విషయంలో పునరాలోచించాలని పార్టీ సీనియర్లు ఎన్నిసార్లు కేసీఆర్ కు తమ విన్నపాలు వినిపించినా గులాబీ బాస్ కేర్ చేయలేదు. పైగా పార్టీ మార్చడం అవమానకరంగా భావిస్తూ వచ్చారు. రాజకీయాలను పట్టుకువేళ్లాడితే ఇక్కడ పార్టీ ఖాళీ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కేసీఆర్ మేనల్లుడు హరీష్ రావుకు కూడా బీఆర్ఎస్ పేరు మార్పు ఇష్టం లేనప్పటికీ మామ నిర్ణయం కాదనలేక ఇన్నాళ్లూ సైలెంట్ గా ఉన్నారు. రీసెంట్ గా జరిగిన ఓ సమావేశంలో పాత టీఆర్ఎస్ కండువాతో దర్శనమిచ్చారు. అయితే ఇది యాధృచ్ఛికమా లేక కావాలనే తన వ్యతిరేకత తెలపడానికా అని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. రీసెంట్ గా బండి సంజయ్ హరీష్ రావు బీజేపీలోకి రావాలనుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని అన్నారు. దీనితో హరీష్ రావు పార్టీ మారతున్నారనే ప్రచారం ఊపందుకుంది. ఇప్పుడు హఠాత్తుగా టీఆర్ఎస్ కండువా ఎందుకు మార్చుకోవాల్సి వచ్చిందో అని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇవన్నీ పక్కన పెడితే మొదటినుంచి సెంటిమెంట్ కే విలువనిచ్చే కేసీఆర్ మదిలో కూడా జరుగుతున్న పరిణామాలపై మనసులో ఆందోళన మొదలయింది. తాము తప్పు ఎక్కడ చేశామనే అంతర్మథనానికి లోనవుతున్నారు. అంతగా ప్రజావ్యతిరేకత ఎందుకు పెరిగిపోయిందో అర్థంకాని పరిస్థితిలో ఉన్నారు. అందుకే రాబోయే శ్రావణ మాసంలో మంచి ముహూర్తం చూసుకుని మళ్లీ బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కనీసం పేరు మార్పుతోనైనా పార్టీకి కలిసి వస్తుందేమో..తిరిగి పూర్వ వైభవం రావచ్చేమో అని భావిస్తున్నట్లు సమాచారం.

తెలంగాణ గీతం
ఆదివారం 21 జూలై 2024

మీరే నా బలం.. మీరే నా బలగం...

అంకిత్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం
పట్నంలో శాసన సభ్యులు సత్యనారాయణకు ఘన స్వాగతం
అంకిత్ ఆసుపత్రి నుండి వైష్ణవి పంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ

ఇబ్రహీంపట్నం20, తెలంగాణగీతం: మానకొండూరు నియోజకవర్గనికి శాసనసభ్యులుగా గెలుపొందిన సందర్భంగా కవ్వంపల్లి సత్యనారయణకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం రోజున ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి పంక్షన్ హాల్లో ఆయనను ఘనంగా సన్మానించారు.సత్యనారాయణ సతీమణి అంకిత్ ఆసుపత్రి అధినేతకు డాక్టర్ అనురాధకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి వారిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మరి కొందరు ఆయనకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరలుగా ఇబ్రహీంపట్నంలో అంకిత్ ఆసుపత్రిని ప్రారంభించి ఎంతో మంది గ్రామలల్లో నిరుపేదలకు ఉచిత క్యాంప్ ద్వార వేలాది మందికి ఉచిత వైద్యం అందజేసామని.ఇంతమంది అభిమానం చూపిన వారదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజాన్ రెడ్డి,యంపిపి కృపేష్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్,యాచారం రవి అంకిత్ ఆసుపత్రి వైద్యులు శివాలాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డీజిల్ తయారీ

హైదరాబాద్ : తినే తిండి, తాగే పాలు, చాయ్, అల్లం పేస్ట్, వాడే వస్తువులు, నూనెలు ఇలా కల్తీకి కాదేది అనర్హం అన్నట్లుగా అక్రమార్కులు చెలరేగిపోతుసున్నారు. తమకు తోచిన విధంగా నకిలీ వస్తువులు, కల్తీ ఉత్పత్తులు తయారు చేసి బురిడీ కొట్టిస్తున్నారు. దొరకనంత వరకు దర్జాగా తిరుగుతుంటారు. తాజాగా వేల లీటర్ల నకిలీ డీజిల్ తయారీ ముఠా ఆట కట్టించారు పోలీసులు. వారి వద్ద నుంచి 12 వేల లీటర్ల డీజిల్ ఉన్న రెండు లారీలను సైతం పోలీసులు సీజ్ చేశారు. ఆ డీజిల్ తయారీ కంపెనీ, విక్రయిస్తున్న పెట్రోల్ బంక్‌లను సైతం అధికారులు సీజ్ చేశారు.పక్కా సమాచారంతో విజిలెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమంగా తరలిస్తున్న 12,000 లీటర్ల రెండు డీజిల్ ట్యాంకర్లను చాకచక్యంగా పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. అక్రమ డీజిల్ ఎక్కడి నుంచి వస్తుందని నిందితులను ఆరా తీసిన అధికారులకు విస్తుపోయే విషయాలు తెలిశాయి. తీగ లాగితే డొంక కదిలినట్టు అక్రమ ఆయిల్ మాఫియా దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. గుజరాత్ నుంచి వేస్టేజ్ ఆయిల్ తెలంగాణకు తీసుకువస్తున్నారు. నందిగామ వద్ద పెట్రోల్ బంక్ సహాయంతో అఫెక్స్ బయో ఫియల్స్ తయారీ పరిశ్రమలో నకిలీ బయో డీజిల్ తయారు చేస్తున్నారని పోలీసులు గుర్తించారు. పలు శాఖల అధికారులు, పోలీసులు సమన్వయంతో శనివారం (జులై 20న) విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నందిగామ బైపాస్ వద్ద ఒక మూసి ఉన్న కంపెనీలో అక్రమంగా గుజరాత్ నుంచి క్రూడ్ ఆయిల్ తీసుకొచ్చి నిల్వచేసినట్లు గుర్తించారు. ఇక్కడ పనికిరాని



అయిల్స్, డిజిల్స్ కలిపి బయోడీజిల్ తయారు చేసి పర్మిషన్ లేకుండా, అక్రమంగా వివిధ బంకులకు, దగ్గరలోని పెద్ద పరిశ్రమలకు తరలిస్తున్నట్లు నిందితులు తెలిపారు.

అక్రమంగా డీజిల్ తయారీ, విక్రయాలు

అక్రమంగా డీజిల్ తయారు చేస్తున్న కంపెనీ సమీపంలో ఒక పెట్రోల్ బంక్ ఉంది. మొదట అక్కడ తనిఖీలు చేసి శాంపిల్స్ తీసుకొని మరిన్ని టెస్టుల కోసం ల్యాబ్ కి పంపించారు. అక్రమంగా డీజిల్ తయారు చేస్తున్న కంపెనీని సీజ్ చేసి 12 వేల లీటర్లతో ఉన్న రెండు డీజిల్ టాంకర్లను నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎంత కాలం నుంచి ఆ కంపెనీలో అక్రమ డీజిల్ తయారుచేస్తున్నారు, ఇందులో ఎవరు ఇన్వాల్ అయ్యారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయనున్నారు. ఇక్కడ పెట్రోల్ బంకుతో సహా అఫెక్స్ బయో ఫియోల్స్ తయారి పరిశ్రమను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. విజిలెన్స్ ఎస్పీతో పాటు డిస్టిక్ సివిల్ సప్లై అధికారి మనోహర్ కుమార్ రాథోడ్, డిప్యూటీ తహసీల్దార్ సివిల్ సప్లైస్ వెంకటప్రసాద్ తదితరులు ఈ తనిఖీలు చేపట్టారు.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పద్ధతిని మార్చుకోవాలి

తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్

తిరుపతి : చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందరిపై బురదలు చల్లడం అనుకోవాలని చిత్తూరు టిడిపి అధ్యక్షులు సి ఆర్ రాజన్ హితువు పలికారు.తనను వైసీపీలోకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీసుకువచ్చి ప్రోత్సహించారని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్ అన్నారు. శనివారం తిరుచానూరులోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో తనకు మద్దతు ఇవ్వాలని నా అనుచరుడు గోవింద రెడ్డి ఇంటి ముందు వారం రోజులు నిరీక్షించిన రోజులు మరిచిపోయావా చెవిరెడ్డి అని ప్రశ్నించారు. తనకు రాష్ట్ర క్యాబినేట్ కార్పొరేషన్ పదవి ఇప్పిస్తానని ప్రమాణం చేసి మాట తప్పింది వాస్తవం కాదా అని నిలదీశారు.స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో చెవిరెడ్డి చేసిన దౌర్జన్యాల వల్ల తాను వైసిపిని వీడానని స్పష్టం చేశారు. తనకు పెద్దిరెడ్డికి ఎలాంటి సన్నిహిత సంబంధాలు లేవని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే పులివర్తినానికి గాడ్ ఫాథర్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూచువారిపల్లిలో ఎమ్మెల్యే నాని కారుపై చెవిరెడ్డి కొడుకు సమ్మెట తీసుకెళ్లి దాడికి యత్నించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.పులివర్తి నాని నిజాయితీగా ప్రజాసేవ చేయడానికి వచ్చారని, అలాంటి వ్యక్తి పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.దొంగ దండాలు పెడుతూ ప్రజలను మోసం చేసే సంస్కృతి చెవిరెడ్డికే చెల్లుతుందన్నారు.సొంత నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్డులను బాగు చేయకుండా వేలాది సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయల తుడా నిధులు దోచుకున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో తిరుచానూరు టిడిపి ముఖ్య నాయకులు కిషోర్ రెడ్డి, హరీ రామ్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, సాయి రాయల్, వాసురెడ్డి, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

32 పళ్లతో జన్మించిన చిన్నారి..



హైదరాబాద్ బాద్20, తెలంగాణగీతం: ఇది జోక్ కాదంటున్న శిశువు తల్లి.. అయితే పిల్లలకు సాధారణంగా ఆరు నెలల నుంచి 12 నెలల మధ్య దంతాలు రావడం ప్రారంభిస్తాయి. అయితే పూర్తిగా దంతాలు రావడానికి చాలా సంవత్సరాలు పడతాయి. అయితే ఎవరినా శిశువు 32 పళ్ళతో పుడితే? నమ్మశక్యం కాని విషయంగా అనుకుంటారు కదా.. అయితే అమెరికాకు చెందిన ఓ మహిళ ఇదే తరహాలో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ వీడియో చూసిన జనాలు ఉలిక్కిపడ్డారు. ఇది చాలా అరుదైన సంఘటన అని వైద్యులు చెబుతున్నారు.బ్రహ్మంగారు చెప్పినట్లు ఒక్కటీగా నిజాలౌతున్నాయి. ముందు ముందు ఇంకా ఏం జరుగుతాయో చూడాలి మరీ.

శ్రీరెడ్డిపై కేసు

కర్నూలు : సినీ నటి శ్రీరెడ్డిపై కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితలపై ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో టీడీపీ నేత రాజు యాదవ్ కంప్లైంట్ చేశారు. దీంతో శ్రీరెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కాగా, ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రులు లోకేశ్, అనిత సహా కొందరు టీడీపీ నేతలపైనా శ్రీరెడ్డి సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేశారనే విమర్శలున్నాయి. ఎన్నికల తర్వాత కూడా సీఎం, ఆయన కుటుంబంపై అసభ్యకర కామెంట్స్ చేశారని.. వీడియోల రూపంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారని టీడీపీ నేతలు ఆరోపించారు. శ్రీరెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మరింత అన్యాయం

నిరుద్యోగుల ఆందోళనకు మద్దతుగా
బీజేవైఎం దీక్షలో బీజేఎల్పీ నేత ఏలేటి

హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వంలో యువతను పూర్తిగా విస్మరించి, తీవ్ర అన్యాయం చేసిండాంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు మరింత అన్యాయం చేస్తునారని బీజేఎల్పీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో నిరుద్యోగుల ఆందోళనకు మద్దతుగా బీజేవైఎం దీక్షలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నిరుద్యోగుల పక్షాన బీజేవైఎం చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలనకు వ్యతిరేకంగా బీజేవైఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తోందన్నారు.మన నీళ్లు, నిధులు, ఉద్యోగాలు మనకు వస్తాయని యువత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి పోరాడారన్నారు.యువత డిక్లరేషన్ పేరుతో 2 లక్షల ఉద్యోగాల కల్పన, రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి, స్వయం ఉపాధి కోసం రూ. 10 లక్షల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాటమార్చి అన్యాయం చేసిందని విమర్శించారు.డిమాండ్ల సాధన కోసం నినరసన తెలుపుతున్న నిరుద్యోగులపై లాఠీచార్జ్ లతో, కేసులు, నిర్భంధాలతో అణచివేస్తున్నరన్నారు.నిరుద్యోగులకు అండగా బిజెపి నిలుస్తుందని తెలిపారు.నిరుద్యోగ యువతకు అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడుతామన్నారు.రేవంత్ బాబా 11 దొంగలుగా మంత్రులు ఎక్కడికక్కడ కౌంటర్లు ఏర్పాటు చేసుకుని పాలన నడిపిస్తున్నరని దుయ్యబట్టారు.

వంద రోజుల్లో స్వర్ణకారుల కార్పొరేషన్‌కి అడుగులు

ముందుకు వచ్చిన మంత్రి నారా లోకేష్ అభినందనలు
ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అత్యవసర సమావేశం విజయవాడ రాష్ట్ర స్వర్ణకార సంఘం కార్యాలయం స్టీరింగ్ కమిటీ సభ్యులు ధనాలకోట శ్రీనివాసరావు వాసు గారు పంచుమర్తి శ్రీనివాసరావు గార్ల తొ రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేసన శివ భావనారాయణ ఎం పోతులూరి ఆచారి నవ్యాంధ్ర కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జింక దివ్య నారాయణ కడారు వెంకటేశ్వర్ రావు విజయవాడ గవర్నర్ పేట కామాక్షి స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి కడారు హేమ సుందర్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెంట కిరణ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత స్వర్ణకారుల పరిస్థితి నూతనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన సమావేశం ఆగస్టు 10వ తారీఖు విజయవాడలో స్వర్ణకార గోల్డ్ అప్రైజర్లను బ్యాంకుల్లో పర్మినెంట్ ఉద్యోగులుగా కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో పెట్టి తీర్మానం చేయాలని డిమాండ్ తో సమావేశం మరియు ఇతర అంశాలు 19 జులై తెనాలి శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం పెద్దలతో జరిగిన సమావేశం వివరాలు ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు పలు సూచనలు రాష్ట్ర కమిటీకి సూచించారు

నాణ్యతగా మరుగుదొడ్లు, బాత్ రూం తదితర మరమ్మతులు చేపట్టాలి

గురుకులంలో పిల్లల పూర్తి బాధ్యత సదరు ఉపాధ్యాయులది, సిబ్బందిదే:
జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి : డా. బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలై కోలుకుంటున్న నేపథ్యంలో సదరు డా. బి ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చేపడుతున్న బాత్ రూం లు, మరుగుదొడ్లు, ఎలక్ట్రికల్ తదితర మరమ్మత్తులు నాణ్యతగా పూర్తి స్థాయిలో చేయాలని, విద్యార్థుల బాధ్యత ఇక మీదట గురుకుల పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులది, సిబ్బందిదని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చేపడుతున్న బాత్ రూంలు, మరుగు దొడ్ల తదితర మరమ్మతులను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి వాటి ఫ్లోరింగ్ పూర్తి తొలగించి టైల్స్ ఏర్పాటు, తలుపులు, ఎలక్ట్రికల్ వర్క్స్, రన్నింగ్ వాటర్ తదితరాలను నాణ్యతగా పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయాలని సదరు పనులు చేపట్టిన ఇంజనీరింగ్ అధికారులను, మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సదరు మరమ్మతులకు అంచనా విలువ సుమారు రూ. 56 లక్షలు కాగా ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ, తాడేపల్లి వారు రూ.25 లక్షలు విడుదల చేశారని, మిగిలిన మొత్తాన్ని ఏర్పాటు చేయనున్నామని పనులు నాలుగు ఐదు రోజుల్లో పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో నమ్మకంగా గురుకుల పాఠశాలలో వారి పిల్లలను ఉంచడం వలన మన బాధ్యత ఎక్కువగా ఉంటుందని, వారిని మన సొంత పిల్లల్లా జాగ్రత్తగా చూసుకోవాలని, విద్యార్థుల పూర్తి బాధ్యత ఇక మీదట గురుకుల పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయులది, సిబ్బందిదని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ, ఏపీ ఈడబ్ల్యూఐడిసి బాలసుబ్రమణ్యం రెడ్డి, మునిసిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, ఎంపిడిఓ మాధవి లత ఎఈ కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.